ఉపాయంవల్ల సులభంగా సుఖాలు దొరకవచ్చు; అప్పటివరకూ నీతిని కోరివున్న సుఖాల్ని వదులుకో. నీతిగా బ్రతకమని బోధించినంత మాత్రాన వినరు .... నీతికి విలువ యిచ్చి నిలిచే సమాజం వచ్చేదాకా!

# చెప్పకు చెప్పకు

## చాగంటి సోమయాజులు




సత్యం విధిలేక వాళ్ళమ్మ రాసిన ఉత్తరం పట్టుకుని రాజరత్నంగారి దగ్గరకి వెళ్ళాడు.

వాణ్ణి చూసి చూడ్డంతో రాజరత్నంగారు "వొచ్చావా? రా" అంటూ ప్రేమతో పిలిచారు. "అమ్మ పంపించిందా?" అని ఆప్యాయతతో అడిగారు. సత్యం ఇచ్చిన వాళ్ళమ్మ ఉత్తరం చదివి వాణ్ణి దగ్గరగా లాక్కొని "శుభం. కాలేజీలో చేరు" అన్నారు.

"కాలేజీలో చేరగానే సరికాదు. ఫస్టు క్లాసులో బియ్యే పేసవు. నిన్ను బ్యాంకి ఆఫీసరుగా వేయించే పూచీ నాది" అన్నారు.

"చదువుతానండీ" అన్నాడు సత్యం.

"అండంకాదు. చదవాలి" అని చెప్పి రాజరత్నంగారు వాళ్ళమ్మ ఉత్తరంలో ...కొంత డబ్బు ఇచ్చి పంపించారు.

సత్యం యింటికి తిరిగి వచ్చేసరికి సావిట్లో నెత్తిమీద ఫేను బ్రహ్మని తిరుగుతున్నది.

"ఫేను కట్టక్కర్లేదా?" అని తమ్ముణ్ణి

WHEN NATURE FAILS

మరింత ఎత్తు. పొడుగు కాగలరు

H New Super eight 2 నుండి 8 అం. వరకు పూచీ. (For Super Heightness)

మీరూ పొడుగు పెరగదలచుకుంటే ప్రపంచ ప్రఖ్యాతి పొందిన మా హైటెక్స్ HYTEX ఔషధాన్ని వాడండి. వయోపరిమితి లేదు. స్త్రీలు పురుషులు కూడా పుచ్చుకోవచ్చు. HYTEX is a great name and meant for popu-lar people I phail (20 TAB. S.) Rs.7-50 advance By M.O. 3 Phails (60 Tabs) Rs. 15/- money order by advance.

M/s London Commercial Coy
Beat No 1, House No 3883 X
Ambalacantt—133001 (N. I)
Correspond in English (AJW 19/78)

దేవి పిల్సు

REGD.

వాడండి ముఖ్యంగా అత్యవసరమైన
క్రమముగా కాక పోయిన బాధతో కూడిన
లేక ఆగిపోయిన బహిష్టుకు
[illegible]

SEALED PACKING [illegible] TABLETS
AVAILABLE AT ALL CHEMISTS

Mfrs: SEENU & CO., MADRAS-21

ఉచితము ఉచితము ఉచితము

తెల్ల మచ్చలు

మా వైద్యము ద్వారా తెల్లమచ్చ రంగు సమూలంగా త్వరితగతిని మామూలుగా మార్చును. మా వైద్యము ఎంత సఫలమైనదో పరీక్షచేసి చూడండి. రోగ వివరములు మాకు వ్రాసి ఒక ప్యాకెట్టు మందు ఉచితంగా తెప్పించుకోండి.

తెల్ల వెంట్రుకలు

పొగడ్త కాదు. మా ఆయుర్వేద తైలము వాడుటవలన వెంట్రుకలు తెల్లబడుట ఆగిపోయి సమూలంగా నల్లగా మార్చును. ఈ తైలము మెదడు మరియు కండ్ల బలహీనతలకు లాభదాయకమైనది. వేలమంది ప్రజలు దీనిని వాడి, లాభము పొంది యున్నారు. ఒక సీసా వెల రు. 10/- 3 సీసాల వెల రు. 28/-పోస్టేజి అదనం.

MRITYUNJAY SUDHA
OWSHADHALAYA,
(A.J) (P.o) Katrisarai (Gaya)

కసిరాడు. వాడి తమ్ముడు నోట్లో బ్రష్షు పెట్టుకుని గుండ్రంగా పళ్ళు పైద తిప్పుతూ ఎర్రగా అన్న వంక చూశాడు.

'కట్టకపోతే మరేం ఫరవాలేదు. ముందు వెళ్ళిన పని ఏమైందో చెప్పు' అన్నది సావిట్లోకి వచ్చిన వాళ్ళమ్మ. సత్యం జేబులోంచి నోట్లు తీసి అమ్మకిచ్చేశాడు. మాట్లాడలేదు. "ఫీసు కట్టకపోతే మరేం ఫరవాలేదు" అని వాళ్ళమ్మే అన్నది. నిర్లక్ష్యం మహా నిర్లక్ష్యం. ఏ ఖాతరూ లేని బతుకు.

ఆ రోజు వాళ్ళమ్మ సత్యాన్ని మరి ఆరుగురు పెద్దల దగ్గరికి పంపింది. వెళ్ళక తప్పక వెళ్ళేడు. ప్రతి ఒక్కరూ వాళ్ళమ్మ ఉత్తరం ప్రకారం డబ్బు సంతోషంగా యిచ్చారు. వెంటనే తీసియిచ్చారు!

సత్యాన్ని వాళ్ళమ్మ వాడి చదువు కోసమే డబ్బుకి వ్యాపకం చేసింది. కాలేజీలో ఫీజూ గట్రా కట్టాలి. పుస్తకాలూ గట్రా కొనాలి.

"చూశావా వెళ్ళరా అంటే ముంగి, మూతి పెట్టావు. కావలసిన దానికి ఏడు రెట్లు తెచ్చావు," అని వాళ్ళమ్మ గులాబీ పువ్వు లాగ మొహాన్ని వికసింపచేసుకుని అంది.

సత్యానికి చిన్నప్పట్నుంచీ ఏదో చీటీ ఇచ్చి వాళ్ళమ్మ పంపడం, వాడు వెళ్ళడం పరిపాటి. ఇప్పుడు బాగా జ్ఞానం వచ్చేసింది. నామోషీ పట్టుకుంది.

'ఇంకెప్పుడూ నేను వెళ్ళను' అన్నాడు.

"పిచ్చి వేషాలు వెయ్యకు, వాళ్ళంతా వూళ్ళో మహా మహులు. అతిరథ మహారథులు. వాళ్ళతో పరిచయం ఎంత పెంచుకుంటే అంత మంచిది. బొత్తిగా మరీ ముడుచుకుపోతున్నావు. చొరవ వుండాలి" అన్నది వాళ్ళమ్మ.

"నేనింక వెళ్ళను. ఇవాళ వెళ్ళేను. అంతే" అన్నాడు.

"ఏం?"

"ఏమో!" అన్నాడు. వాడికి కళ్ళనిండా నీళ్ళు నిండాయి. వాడికి తెలుసు. ఏమని వాళ్ళమ్మకి చెబుతాడు? చెప్పలేడు. వాళ్ళమ్మకీ తెలుసు. వాడికి బాగా జ్ఞానం వచ్చేసింది.

"పోనీ వెళ్ళొద్దులే. తమ్ముడే వెళతాడు. బాగా చదువుకో. ఆ పని మాత్రం చెయ్యి" అన్నది వాళ్ళమ్మ. ఆ తరువాత నిజంగానే వాళ్ళమ్మ వాణ్ణి ఎక్కడికీ పంపడం మానేసింది. వాడి వెనకాల పుట్టిన వాడి తమ్ముణ్ణి పంపుతున్నది. వాడు వెడుతున్నాడు. తమ్ముడు పెద్ద జుత్తు పెంచి చింపాంజీలాగ తయారై అమ్మచెప్పే పనులు హాయిగా చేస్తున్నాడు. వాడు ఈ రోజుల్లో కుర్రాడు. వాడేదీ ఖాతరు చెయ్యడు. రోడ్డు మీద నిలబడి వాడు సిగరెట్టు కాల్చే తీరులోనే వాడి స్వభావం కనబడుతుంది.

వెనక ఓసారి పండక్కి కుట్టించుకొన్న బట్టలు మిషను కుట్టువాడి దగ్గర సత్యం తీసుకుంటున్నాడు. ఇద్దరు ఆడవాళ్ళు అక్కడికి వచ్చారు.

"ఎన్నేసి జతలు కుట్టించుకొన్నారు?" అని ఒకర్తి ఆరా తీసింది.

"మూడేసి" అన్నాడు సత్యం.

"మొగుడు చచ్చిపోయినా ఒడ్డు బాగానే లాక్కొస్తున్నాది" అన్నదావిడ. ఆ మాట అందుకుని రెండో ఆవిడ,

"అందరికీ చేతనౌతుందా? ఆవిడికి చేతనౌను" అన్నది. ఆ మాటలు వాణ్ణి ఆనాడే శూలాల్లాగా గుచ్చుకున్నాయి.

రాత్రిళ్ళు వాళ్ళమ్మకోసం ఎవరో ఒకరు రోజూ వచ్చేవారు. ఉదయం గదిలో పకోడీలు, మిరపకాయ బజ్జీలు, చిరి చేగోడీలు కారపు సామానులు బోలెడు పొట్లాల్లో మిగిలి ఉండేవి. సత్యం, వాళ్ళ తమ్ముడు, చెల్లీ పొద్దున దెబ్బలాడుకు తినేవారు! జీడిపప్పు మిగిలివుంటే కీచులాట పెద్దదయేది! చిన్నప్పుడు వాడికేం అనిపించలేదు. ఎంతో సరదాగా వుండేది!

గదిలో రోజూ సీసా ఒకటి ఏ మూలనో పడిఉండేది. పదిపదిహేను రోజులుకాగానే సీసాలన్నీ పోగుచేసి సీసాలు కొనేవాడికి అమ్మేవారు. ఆ వచ్చిన డబ్బులు ముగ్గురు పిల్లలూ పంచుకొనేవారు!

వాళ్ళమ్మ గది ఎప్పుడూ మందువాసన కొడుతూ ఉంటుంది. వాడిచిన్నప్పటినుంచి ఆ వాసన కొన్నిసంవత్సరాలై గదిని పట్టుకు వొదలలేదు. వాళ్ళమ్మ పొద్దున మందు వాసనతో ఘుమఘుమలాడుతుంది. సాయంత్రం సెంటు వాసనతో ఘుమఘుమ లాడుతుంది.

సత్యం వాళ్ళూ కాస్త పెద్దయినాక వాళ్ళింటికి ఎప్పుడో తప్ప సాధారణంగా ఎవరూ రావడం లేదు. వాళ్ళమ్మే బైటికి పోతున్నది. కారొస్తుంది. వెళుతుంది. కారొస్తుంది ఏ తెల్లవారు ఝామునో, అర్ధరాత్రో దింపుతుంది. జోగుతూ వొచ్చి పడుకుంటుంది. పట్టణంలో పెద్ద లాడ్జిలు వచ్చాయి. పెద్ద ఖాతాలు ఏర్పడ్డాయి.

సత్యానికి బాగా జ్ఞాపకం వోనాడు తెల్లవారు ఝామున రాజరత్నంగారు వాళ్ళమ్మని తీసుకొచ్చారు. రెండుచేతులా పట్టుకొని కారులోంచి ఇంచుమించు మోసుకొచ్చి గదిలో మంచంమీద జాగ్రత్తగా పడుకోబెట్టారు.

"మీ అమ్మని లేపకండి. కంగారు పడ

కండి. పొద్దునకి గీరపోయి సుఖంగా ఉంటుంది" అని చెప్పి వెళ్ళారు.

ఆనాడు సత్యానికంతా మామూలుగానే ఉండేది. ఇప్పుడు రక్తం ఉడికిపోతున్నది. కాని ఏమి చెయ్యగలడు?

మొగుడు చచ్చిపోయాక వాళ్ళమ్మ పిల్లలతో బతకడానికి వో మార్గాన్ని పట్టది. ఆ మార్గం పట్టినవాళ్ళు సర్వ సాధారణంగా పాము నోట్లోపడి పాతాళానికి పోతారు. వాళ్ళమ్మ నిచ్చెనలు ఎక్కి పరమపద సోపానము చేరుకుంది! దాని పద్ధతిని అది "బొరా" అని సంసారం చేస్తున్నది.

ఇరవై ఏళ్ళయి సత్యం భూమ్మీద బతుకుతున్నాడు. ఏ అన్నం తింటున్నాడు? ఏ బట్ట కడుతున్నాడు? చదువు ఎలాగ చదివాడు? ఆ ఉచ్చులోంచి తప్పించుకోవడం వాడి తరంకాదు. ఆ ఉచ్చులోనే బతుకుతూ బి.కాం. పేసయాడు.

వాడి తమ్ముడు చదువుకి స్వస్తి చెప్పేశాడు. ఊళ్ళో హుషారుగా తిరుగుతున్నాడు. వాళ్ళమ్మ స్నేహితుల్ని పట్టుకొని వాడు బాగా విజృంభించాడు. ఏకారులో చూసినా వాడే. ఊళ్ళో పెద్దలందరికీ వాడి అవసరమే. ఎక్కడికో పంపుతూ ఉంటారు. వాడు వెళుతూ ఉంటాడు. తోవంట పోతూ వాడు కనపడ్డాడా కార్లు ఆగిపోతాయి. వాణ్ణి ఎక్కించుకుని వెళతాయి!

తమ్ముడు తగలడ్డాడా, బాగుపడ్డాడా? చెప్పడం కష్టమే. సత్యానికి ఏమీ తెలియదు. చెల్లిగురించే వాడికి గాభరా పట్టుకుంది. అది పెద్దమనిషైంది, పెద్ద వేషాలు వేస్తున్నది. తల్లివెంట వెళుతూఉంటుంది. తల్లి అడుగుజాడల్లో కొన్ని అడుగులు వేసేసిందా అని వాడికి భయంపట్టుకొంది.

తల్లిని మార్చడం వాడి తరం కాదు. తమ్ముడేమైనా తఖరులేదు. చెల్లి? అది సలక్షణంగా, లోకతీరుగా చక్కటి గృహిణి కావాలి. అదే వాడి ఆకాంక్ష. తనకి ఉద్యోగమే అయితే తాను పెళ్ళి చేసుకుని చెల్లిని తనతో తీసుకుపోవచ్చు.

ఉద్యోగానికి ప్రయత్నాలు చేస్తున్నాడు. ఫలిస్తాయని నమ్మకం లేదు. కాని వాడికి తెలియకుండానే వాళ్ళమ్మ వాడికి తగిన ప్రయత్నమే చేసింది. ఆ సమయమూ వచ్చింది. పొద్దున్నే చెప్పింది.

"సత్యం నువ్వు ఇవాళ నీ సర్టిఫికేట్లు పట్టుకుని సరిగ్గా పదిన్నరకి - వింటున్నావా? - సరిగ్గా పదిన్నరకి రాజరత్నంగారి ఆఫీసుకి వెళ్ళు. నీకు బేంకి ఉద్యోగం తప్పకుండా ఇస్తారు" అన్నది. ఉద్యోగం రావడం ఇష్టమేకాని రాజరత్నం ద్వారా ఇష్టములేదు!

వాడు మాట్లాడలేదు. పద్దైపోయినా వాడు తెమలలేదు. వాడికి వెళ్ళడం ఇష్టంలేదు.


"లేరా ఉద్యోగం అక్కరలేదా? ఏవిట్రా నసుగుడు?" అన్నది వాళ్ళమ్మ. వాడిలో చలనం కలగలేదు.

"నువ్వు ఈ ఇంటికి విరుద్ధంగా తయారయావు. నువ్వు ఉత్త అమాయకుడివి. నీకో ఉద్యోగం ఇప్పించి నిన్నో ఇంటివాణ్ణి చేద్దామనే ప్రయత్నం చేశాను. సమయం వచ్చింది. చెపుతున్నాను వెళ్ళు" అంది. వాడు కదలలేదు.

బేంకి మేనేజింగు డైరెక్టరుగారు వస్తున్నారు. ఉద్యోగం తప్పకుండా వస్తుంది. రాజరత్నంగారు "టైము" మనిషి. ఆవేళ తప్పితే మరి దొరకడు. కోటి పనులున్న కోటీశ్వరుడు.

వాళ్ళమ్మ ఉండలేకపోయింది.

"నీ బాధ నాకు తెలుసు. నేనేపని చేసినా మీ కోసమే చేశానురా! వెళ్ళు. ఉద్యోగం



వస్తే ఈ యింటినీ, ఈ తల్లినీ విడిచి మరో వూరు పోదువుగాని. నాకు తెలుసు అప్పటి దాకా నీ మనసు స్థిమితపడదు. ఈ ఒక్క మాటుకి వెళ్లు. నిన్ను బతిమాలుకొంటాను. వెళ్ళు" అని వాళ్ళమ్మ ఏడవడం మొదలు పెట్టింది. వాళ్ళమ్మ ఏడవగా వాడెప్పుడూ చూడలేదు.

వాడిమీద వాళ్ళమ్మ కడుపులో అంత ప్రేమ వుందని వాడికి తెలియదు. వాడికి కట్టలు తెగ్గొట్టుకుని ఏడుపు వచ్చింది.

"వెళతానమ్మా వెళతాను" అని ఏడుస్తూ వెళ్ళి సర్టిఫికేట్లు తీశాడు. కాని టైము పద కొండు దగ్గరై పోయింది. వాళ్ళమ్మ ఏడుస్తూనే వుంది.

'త్వరగా వెళ్ళు టైము అయిపోయింది' అని హెచ్చరిస్తూనే వుంది. వాళ్ళమ్మ వాడి బాధ పూర్తిగా అర్థం చేసుకుని వుందని వాడికి తెలియదు. తెలుసుకుని కంపించి పోయాడు.

కారొచ్చిన చప్పుడే కాలేదు. కారు తలుపు ఛడీమని వేస్తే కారొచ్చిందని తెలిసింది. బూట్ల చప్పుడైంది. రాజరత్నం గారు తలుపుతోసుకుని టకటకా వచ్చేశారు.

"సత్యంని పంపమన్నాను. పంపావు కాదేమి?" అని అడిగారు.

"మీ దగ్గరకే వస్తున్నాడు. మీరు వచ్చేశారు" అన్నది వాళ్ళమ్మ.

"పదపద" అంటూ ఆయన సత్యంని ముందుకు తోసి చకచకా వెళ్ళిపోయారు. యాంత్రికంగా సత్యం వెంబడించాడు.

గొప్ప మానవతావాదిగా రాజరత్నం గారు వూళ్ళో పేరు మోశారు. ఏ మంచి కార్యానికి చందా కెళ్ళినా వచ్చిన వాళ్ళు కోరుకున్నంత ఇస్తారు సంతోషంగా. తిప్పకుండా వెంటనే ఇస్తారు. ఈ పని చేస్తాను. ఈ సాయం చేస్తాను అన్నారా చేసేరే. సత్యం రావడం ఆలస్యమైతే తనకి తానే - ఆయనకి వున్న వ్యాపకాలతో జ్ఞాపకం ఉంచుకొని - వచ్చేశాడు.

ఆవేళ బేంకి మేనేజింగు డైరెక్టరుగారే వచ్చారు. సత్యంకు ఉద్యోగం వేసి ఆర్డరు పట్టుకొని వచ్చారు- అప్లికేషను లేకుండానే! వెనకటి తేదీతో అప్లికేషను తీసుకున్నారు! రాజరత్నంగారి సిఫారుసుకి అంత విలువ ఉన్నది.

"రేపే! వెళ్ళి జాయిను అయిపో" అన్నారు డైరెక్టరుగారు.

"రేపే!" అన్నాడు సత్యం. అంత వెంటనేనా అని వాడి ఆశ్చర్యం.

"లేకపోతే రోజు జీతం పోదూ?" అన్నారు రాజరత్నంగారు.

"రోజు సర్వీసూ పోతుంది" అన్నారు డైరెక్టరుగారు. సత్యం వాళ్ళదగ్గర సెలవు తీసుకున్నాడు. ఆ మధ్యాహ్నమే ఉన్న వూరు వదిలి మరో వూరుకి బస్సు ఎక్కాడు. బస్సుకి వచ్చి వాళ్ళమ్మ వాడిని కళ్ళు తుడిచేసుకుంటూ సాగనంపింది.

రోజల్లా చేతినిండా పని వుండడంతో సత్యం కుదటపడ్డాడు. వాడికి ఒకటే ఆలోచన. చెల్లెకి పెళ్ళి చెయ్యాలి,

వాడి తమ్ముడు తరుచు వాడి వూరొచ్చి బ్యాంకికొచ్చి వాణ్ణి పలకరిస్తున్నాడు. డబ్బు కావాలా అని అడుగుతున్నాడు. వాళ్ళమ్మే తమ్ముణ్ణి కలయమంటున్నాది.

"నాకు డబ్బు అక్కరలేదు. చెల్లికి పెళ్ళి సంబంధం చూడండి" అని తమ్ముడికి చెప్పేడు.

తాను అందంగా వుంటాడు. చెల్లి తన కన్నా అందమైంది. ఇద్దరిదీ వాళ్ళమ్మ పోలిక. తీవ్రంగా పెళ్ళి ప్రయత్నం చేస్తున్నాడు.

వాడి తమ్ముడెప్పుడూ కారొకటి పట్టుకొని వస్తాడు. వాడెందుకు వస్తాడో సరిగ్గా సత్యానికి తెలియదు. చూచాయగా తెలుసు. వాడోనాడు వాళ్ళ బేంకికెదురుగా ఉన్న ఆఫీసు దగ్గరే కారు ఆపేడు. తన దగ్గర కొచ్చాడు.

"ఇక్కడ కొచ్చావేం?" అని తమ్ముణ్ణి అడిగాడు.

"దాని మాటకేం? నిన్ను అమ్మ వస్తే నాతో తీసుకురమ్మంది. రేపు సెలవు పెట్టు. లేదా ఈ ఆదివారం తప్పకుండా రమ్మంది" తమ్ముడు చెప్పేడు.

"ఆదివారం వద్దామనే అనుకుంటున్నాను." అన్నాడు.

"ఇవాళే రాకూడదూ? ఎదురు ఆఫీసు చూశావు? అందులో ఇద్దరమ్మాయిలు ఉన్నారు. చాలా అందమైన వాళ్ళు. నువ్వూ చూసే వుంటావు. వాళ్ళని కారులో మన వూరు ఈ రాత్రికి మోసుకుపోవడం మన ఉద్యోగం. నువ్వూ సరదాగా రా" అన్నాడు తమ్ముడు.

"ఇదీ నీ ఉద్యోగం!"

"దీన్ని మించిన ఉద్యోగం లేదు. పెద్ద పెద్ద వాళ్ళ దగ్గరకి మీదికిపోతే అందరిదీ ఇదే బతుకు. నీతికిపోయిన వాడు అడుక్కిపోతాడు. అడుక్కుతింటాడు."

"అవినీతిలో వుంది ఐశ్వర్యం!"

"ఉంది - ఈ అమ్మాయిల్ని హైదరాబాదు వెంటపెట్టుకుపోతే ఏ పనైనా చేసుకురావొచ్చు" అన్నాడు తమ్ముడు. పెద్ద వాళ్ళ మధ్య తమ్ముడు పడ్డాడు. వాళ్ళ పెద్ద వ్యవహారంలో పెద్ద వ్యవహర్తే అయేడు.

"వస్తే ఇవాళ నాతో రా. ఈ అమ్మాయిలు మంచి "ఫైల్లో" వున్నారు. చూదువు గాని" అన్నాడు.

"నేను ఆదివారం వస్తాను" అన్నాడు సత్యం. ఆదివారం వెళ్ళేడు.

"అమ్మా చెల్లికి పెళ్ళి చేసెయ్యాలి" అన్నాడు.

"సంబంధం చూడు" అన్నది వాళ్ళమ్మ.

"చూశాను. నువ్వు తీసుకు రమ్మంటే ఆదివారం తీసుకొస్తాను."

"కుర్రాడు ఏం చేస్తున్నాడు?"

"నా పనే. నాకన్నా రెండేళ్ళు సీనియరు."

"గుమస్తా! గుమస్తా ఖర్మం దానికేమిరోయ్! చూడగలిగితే పది లక్షల సంసారిని చూడు" అన్నది వాళ్ళమ్మ.

"ఈ సంబంధం దానికి చాలు. సలక్షణంగా వుంటుంది."

"జనతా కోకకట్టి చల్లా కూడూ తినమంటావు!"

'అదే గౌరవంగా ఉంటుంది' అన్నాడు.

"చెల్లి నడుగు." చెల్లీ, తమ్ముడూ అక్కడే ఉన్నారు.

"ఛీ! నేను చేసుకోను. గుమస్తాగాడి జీతం గుడ్డ ముక్కలకి చాలదు" అన్నది చెల్లి.

"దాని పెళ్ళికేం తొందర నాయనా? తగుల్తాడు ఎవడో తగినవాడు" అని ధీమాగా అంది వాళ్ళమ్మ.

లాభం లేదు. ఈ వ్యక్తులు వ్యక్తులవల్ల మారరు. వ్యవస్థ మార్చాలి.

ఎన్నాళ్ళో కాలేదు. వాళ్ళ తమ్ముడు వచ్చి సగర్వంగా చెప్పేడు.

"నీకు బ్రహ్మాండమైన న్యూస్. చెల్లి కోటీశ్వరుణ్ణి పట్టేసింది" అని చెప్పేడు. పట్టేసింది?

లక్ష రూపాయల మేడ దాని పేర రాసేశాడు. లక్ష రూపాయలు ఫిక్సెడ్ డిపాజిట్టు బేంకిలో దాని పేర కట్టాడు. కారు ఇచ్చాడు. ఎవరా కోటీశ్వరుడు?

రాజరత్నం!

"మేము మేడలోకి మారిపోయాము. ఎక్కడో చెపుతాను" అన్నాడు తమ్ముడు.

"చెప్పకు చెప్పకు, అది నేను వొచ్చే చోటు కాదు" అన్నాడు సత్యం.